ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలి

- గుండ్లపోచంపల్లి మున్సిపల్ సాధారణ సమావేశం
- హాజరైన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

గుండ్లపోచంపల్లి మున్సిపల్ సాధారణ సమావేశంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ రూరల్, సెప్టెంబర్ 23: గుండ్లపోచంపల్లి మున్సిపల్ సాధారణ సమావేశాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డిలు విచ్చేసి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షించారు. మున్సిపల్ అభివృద్ధికి పాలకవర్గ సభ్యులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని వారు సూచించారు. ఈ సమావేశంలో రూ. 75 లక్షల నిధులతో మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో గణేశ్ నిమజ్జనం, బతుకమ్మ, దసరా పండుగ కార్యక్రమాలు నిర్వహించుటకు, సిబ్బందికి బట్టలు, వర్మికంపోస్ట్ షెడ్డు నిర్మాణం, రోడ్లపై ఏర్పడ్డ గుంతలను పూడ్చుటతో గతంలో తీర్మానం చేసిన పలు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని కొంపల్లి బ్రిడ్జి నుంచి గౌడవెళ్లి గ్రామ ఓఆర్ఆర్ వరకు రోడ్డును వెడల్పు చేసి డివైడర్ ఏర్పాటు చేసి, రోడ్డు వెంట వీధి దీపాలను ఏర్పాటు చేయటకు పార్లమెంట్ నిధులను మంజూరు చేయాలని కోరుతూ ఎంపీకి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

రూ.3.30కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, సెప్టెంబర్ 23 : చిలుకానగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో రూ.3.30 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై పనులకు శంకుస్థాపన చేశారు. కల్యాణపురి, టీచర్స్‌కాలనీ, చిలుకానగర్ ప్రభుత్వస్కూల్ ప్రాంతంలో, మజీద్ గల్లీలో, తదితర ప్రాంతాల్లో చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.కార్పొరేటర్ బన్నాలతో కలిసి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, త్వరలోనే పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తారని చెప్పారు. రోడ్లు, డ్రైనేజీలు, తదితర సమస్యల పరిష్కారానికి తనవంతు తోడ్పాటు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తిచేసి, అభివృద్ధి, సంక్షేమానికి చేయుత నందిస్తామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తనదృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, ఏఈ రాజ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కేదార్, నాయకులు వీబీ.నరసింహ, కొండల్‌రెడ్డి, రాజ్‌కుమార్, నారాయణరెడ్డి, శేఖర్, నరేష్, రవీందర్‌రెడ్డి, మోహన్, శ్రీనివాస్, బాలు, బాల్‌రెడ్డి, రామాంజనేయులు, పరమేష్, రమేష్, బలరాం, యాదగిరి, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 120 వినతులు

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న డిప్యూటీ కలెక్టర్ సైదులు, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 23: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 120 వినతులు వచ్చాయని డిప్యూటీ కలెక్టర్ సైదులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

శామీర్‌పేట, సెప్టెంబర్ 23: విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని అలియాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. 33-11కేవీ అలియాబాద్ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ మజీద్‌పూర్ ఫీడర్‌లో అలియాబాద్, మజీద్‌పూర్ గ్రామాలు, వ్యవసాయ క్షేత్రాలు, పరిశ్రమలు మంగళవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు.

ఆక్రమణల తొలగింపు

ఉప్పల్, సెప్టెంబర్ 23: ఉప్పల్-రామంతాపూర్ ప్రధాన రోడ్డులో ఆక్రమణలను ఉప్పల్ మున్సిపల్ అధికారులు సోమవారం తొలగించారు.ఈ మేరకు పలు వ్యాపార, వాణిజ్య సంస్థల ఆక్రమణలను యంత్రాల సహాయంతో కూల్చివేశారు. రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన, వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేసిన తగిన చర్యలు చేపడతామని ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.అలాగే మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ చౌరస్తా నుంచి శివ హోటల్ చౌరస్తా వరకు కాప్రా మున్సిపల్ అధికారులు జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఫుట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ గిరిరాజ్, న్యాక్ ఇంజినీర్లు యోగి, అశ్విని గౌడ్, చైల్‌మెన్లు గంగాధర్, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

జడ్సీకి విజ్ఞప్తి

కాప్రా, సెప్టెంబర్ 23: కాప్రా సర్కిల్ కుషాయిగూడ కూరగాయల మార్కెట్ హోల్‌సేల్ వ్యాపారులు తమ కాంటాలకు శాశ్వత స్థలం కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డిని కలిసి తమ సమస్యలు తెలియజేయగా, వారు వ్యాపార ప్రతినిధులతో కలిసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌ను కలిసి కూరగాయల హోల్‌సేల్ వ్యాపారులకు విజ్ఞప్తిని పరిశీలించి తగిన న్యాయం చేయాలని జడ్సీనికోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జడ్సీ త్వరలోనే సమస్యను పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంటా సభ్యులు పాల్గొన్నారు.

రేపు పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

ఘట్‌కేసర్,సెప్టెంబర్23:ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం సర్వసభ్య సమావేశం ఈనెల 25న నిర్వహిస్తున్నట్లు చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి తెలిపారు.ఉదయం 11 గంటలకు నారాయణ గార్డెన్‌లో నిర్వహిస్తామన్నారు. సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు,పాలక వర్గం సభ్యులు,రైతులు పాల్గొనాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

ఉప్పల్, సెప్టెంబర్ 23: చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ చిల్కానగర్ డివిజన్ అధ్యక్షుడు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ విజయకుమారికి సమస్యలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, విద్యార్థుల ఉత్తీర్ణతపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని కోరారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సమస్యపై స్పందించిన జాయింట్ కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డీఈఓ విజయకుమారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహా ముదిరాజ్, శివకుమార్, వినయ్‌రెడ్డి, దత్తసాయి, శ్రీనివాస్,, ఉపేందర్‌రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్ చారి, శివకుమార్ పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం:ఎమ్మెల్యే



సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అల్వాల్ డివిజన్ జానకి కాలనీసభ్యులు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 23: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో అల్వాల్ డివిజన్ జానకినగర్ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీలలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు నాయకులు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ జానకి నగర్ కాలనీలోని పార్కులో టూల్ రూంతో పాటు సుందరీకరణ చేస్తామని అన్నారు. అంబేద్కర్‌నగర్ కాలనీలలో స్ట్రీట్ లైట్లు, డ్రైనేజీ, నల్లా కనెక్షన్‌లతో పాటు నీటి సరఫరాను మెరుగు పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, వెంకటరావు, శ్రీనివాస్, నరేష్, సోను, శ్రీధర్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు సలాం..

లక్ష్మీనగర్ వీధిలో మ్యాన్‌హోల్‌లో మట్టిని తొలగింపును పర్యవేక్షిస్తున్న జలమండలి మేనేజర్ వేణుగోపాల్

కాప్రా, సెప్టెంబర్ 23: మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్ 'లక్ష్మీనగర్ కాలనీలో మురుగు -పరుగు' శీర్షికన సోమవారం ప్రచురితమైన కథనానికి జలమండలి అధికారులు స్పందించారు. జలమండలి జనరల్ మేనేజర్ సంతోష్, డీజీఎం సతీష్ ఆదేశాలతో మేనేజర్ వేణుగోపాల్ ఇతర అధికారులు, సిబ్బంది సమస్యాత్మక ప్రాంతానికి రెండు భారీ ఎయిర్‌టెక్ వాహనాలతో తరలివెళ్లి డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు, పైపులైన్లలో పేరుకుపోయిన సిల్ట్‌ను, ఇతర వ్యర్థాలను తొలగింపజేశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన సిల్ట్ తొలగింపు కార్యక్రమాన్ని జలమండలి ఉప్పల్ జనరల్ మేనేజర్ సంతోష్ పరిశీలించారు.పైపులైన్లు, మ్యాన్‌హోళ్ల నుంచి తొలగించి వీధుల్లో కుప్పలుగా పోసిన సిల్ట్‌ను ఒకటి, రెండు రోజుల్లో ప్రత్యేక వాహనాల ద్వారా తొలగింపజేస్తామని మేనేజర్ వేణుగోపాల్ అన్నారు. మురుగు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేసిన నమస్తే తెలంగాణకు స్థానిక కాలనీవాసులు ఆర్టీసీ రిటైర్డ్ అధికారి బాల్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రత్యేక నిధులతో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాం

దమ్మాయిగూడ బండ్లగూడ 5వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ ప్రణీత, కౌన్సిలర్ సురేఖ

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 23: ప్రత్యేక నిధులతో దమ్మాయిగూడ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని బండ్లగూడ 5వ వార్డులో ఎమ్మెల్సీ వాణిదేవి అందించిన రూ. 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం చైర్‌పర్సన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సురేఖ భాస్కర్‌గౌడ్, నాయకులు భాస్కర్‌గౌడ్. పాండు, రాజుముదిరాజ్, సాయిలత, గణేష్, వంశీ, నర్సింగ్, పవన్, కనకయ్య,కిశోర్,కరుణకర్,నాగేశ్వర్‌రెడ్డి, బాలకృష్ణ. ఉన్నారు.

తడి,పొడి చెత్త నిర్వహణపై అవగాహన

తూంకుంట మున్సిపాలిటీలో అవగాహన కల్పిస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ రేణుక.

శామీర్‌పేట, సెప్టెంబర్ 23 : తడి,పొడి చెత్త నిర్వహణపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ రేణుక అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షణ్-2024లో భాగంగా స్వయం సహాయక బృంతాల సభ్యులు, పురపాలక సిబ్బందితో కలిసి తడి,పొడి చెత్త సేకరణపై పలు కాలనీ వాసులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్వరాన్మెంట్ ఇంజనీర్ కన్నేశ్వర్‌రావు, జవాన్లు, ఆర్‌పీలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ముఖ్యసలహాదారుడిని కలిసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్

ఉప్పల్, సెప్టెంబర్ 23: ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని సోమవారం గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్‌రెడ్డి రఘుపతిరెడ్డి కలిశారు. ఈమేరకు డైరెక్టర్‌గా అవకాశం కల్పించడంపై ధన్యవాదాలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోప్రతినిధులు పాల్గొన్నారు.

సల్‌జల్ మిత్రపై శిక్షణ శిబిరం ప్రారంభం

మాట్లాడుతున్న మిషన్ భగీరథ డీఈ విజయశ్రీ మహేందర్.

శామీర్‌పేట, సెప్టెంబర్ 23: నీటి సమస్య పరిష్కారం కోసమే మిషన్ భగీరథ సల్‌జల్ మిత్ర అని మిషన్ భగీరథ డీఈ విజయశ్రీ మహేందర్ అన్నారు. శామీర్‌పేట మండలం పరిషత్ కార్యాలయం సమావేశ మందిరం మిషన్‌భగీరథ శాఖ ఆధ్వర్యంలో సల్‌జల్ మిత్ర కార్యక్రమంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారం కోసమే మిషన్ భగీరథ సల్‌జల్ మిత్ర కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. గ్రామంలో నీటి సరఫరా పథకం కోసం చిన్నపాటి మరమ్మతులు, బోరుబావులు, చేతి పంపు బోర్ పంపులు, సింగిల్, త్రీఫేస్ మోటార్లు, హెచ్‌పీసీట్యాప్, పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులు నీటి నాణ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు కొల్తూర్ గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డి మెకానిక్ సమక్షంలో మోటార్‌ల పనితీరు కరెంటు సమస్యలపై వివరించడం జరిగిందన్నారు. మేడ్చల్, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లోని గ్రామ మంచినీటి సహాయకులకు మిషన్ భగీరథ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు మమతాభాయి, వత్సలాదేవి, వసంతలక్ష్మి, ఏఈ ఈలు స్వాతి, శ్యామ్యల్, అఖిల, శ్రీదేవి, విద్యాసాగర్, ఆయా మండలాల వాటర్‌మెన్లు పాల్గొన్నారు.

విద్యార్థులు ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్‌పై పట్టు సాధించాలి

విజేతలకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్న ఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాసమూర్తి.

శామీర్‌పేట, సెప్టెంబర్ 23 : విద్యార్థులు ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్‌పై పట్టు సాధించాల్సిన అవసరం ఉందని ఐపీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ శ్రీనివాసమూర్తి అన్నారు. శామీర్‌పేటలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట(టీజీఎస్‌డబ్ల్యూఆర్‌డీసీ)లో ఐపీఈ కళాశాల యాజమాన్యం సోమవారం ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ కాంపిటీషన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్‌పై పట్టు సాధించాలన్నారు. కాంపిటీషన్స్‌లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు, ప్రసంశ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐపీఈ ప్రొఫెసర్ వై.రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్, డాక్టర్ చేతన, కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ రాజ్యలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు రుణాలు

మేడ్చల్, సెప్టెంబరు 23: ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు రాయితీపై రుణాలు ఇవ్వనున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ప్రశాంత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన మంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ (పీఎంఎఫ్ ఎంఈ)పథకంలో భాగంగా 35 శాతం రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు రుణాల మంజూరు దరఖాస్తులు కోరుతున్నామన్నారు. దరఖాస్తుదారులు 18 నుంచి 55 ఏండ్లలోపు ఉండాలని, గతంలో ఏదైనా ప్రభుత్వ పథకం నుంచి రాయితీ పొంది ఉండకూడదన్నారు. 35 శాతం అనుసంధాన రాయితీ ఉంటుందని, లబ్ధిదారుల వాటా కనీసం 10 శాతం ఉండాలని, మిగితా మొత్తం బ్యాంకు నుంచి రుణం తీసుకో వాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, సూక్ష్మ ఆహార పరిశ్రమలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామీణ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు కోసం http;//pmfme.mofpi.gov.in ను సందర్శించా లన్నారు. లేదంటే జిల్లా ఆహార శుద్ధి పరిశ్రమల డీఆర్‌పీ డీఎస్ అమర్‌సింగ్ 94934383 47 నెంబరులో సంప్రదించాలని ఆయన సూచించారు.

28న ఎంజే మార్కెట్‌లో గజల్ షాయారీ

సిటీబ్యూరో, సెప్టెంబరు 23 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ వారసత్వాన్ని కాపాడుట, కళలను ప్రోత్సహించేందుకు జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ సాయంత్రం ఎంజే మార్కెట్ ప్రాంగణంలో గజల్, షాయారీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రముఖ గజల్, షాహిరి కళాకారులచే నిర్వహించనున్నందున ఆసక్తిగల వారంతా బుక్ మై షో లింక్ ద్వారా బుక్ చేసుకొని సీటును రిజర్వ్ చేసుకోవాలని జీహెచ్ఎంసీ కోరింది. హైదరాబాద్ వారసత్వ సంపదను భవిష్యత్తు తరాలకు అందించాలనే సంకల్పంతో ప్రజా సంబరాల కార్యక్రమాల ద్వారా చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కమిషనర్ చెప్పారు. పరిమిత సీట్లు ఉన్నందున ఆసక్తి గల వారందరూ బుక్ మై షో ద్వారా బుకింగ్ చేసుకోవాలని కమిషనర్ కోరారు.

ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకాంక్షలు

ఎమ్మెల్సీని శాలువాతో సత్కరిస్తున్న నేతలు

ఉప్పల్, సెప్టెంబర్ 23: మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిని ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు సోమవారం కలిశారు. ఈమేరకు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, రామంతాపూర్ ఇన్‌చార్జి గిరిబాబు, మాజీ కార్పొరేటర్ పావనిమణిపాల్‌రెడ్డి, నాయకులు రవికుమార్, రాఘవరెడ్డి, భిక్షపతిచారి, యాదగిరి, రవి, గరిక సుధాకర్, కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

కులగణనను కేంద్రం ప్రభుత్వం తక్షణమే చేపట్టాలి

కాప్రా, సెప్టెంబర్ 23: దేశంలో కులగణనను కేంద్రప్రభుత్వం తక్షణమే చేపట్టాలని సీపీఐ రాష్ట్ర సహాయకార్యదర్శి ఎన్.బాలమల్లేష్ కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి అధ్యక్షతన ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో జరిగిన బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి బాలమల్లేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలంగాణలోబీసీకులగణనను చేస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆచరణలో దానిని చేపట్టడం లేదని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సీపీఐ సహాయకార్యదర్శి డి.దామోదర్‌రెడ్డి, కార్యవర్గసభ్యులు కృష్ణమూర్తి, బీసీ హక్కుల సాధనసమితి జిల్లా సహాయకార్యదర్శి మంగళంపల్లి తిరుపతి, జిల్లా కోశాధికారి బాపిరాజు, జిల్లా నాయకులు, మహిళానాయకురాళ్లు పాల్గొన్నారు.

ట్రావెల్ సంస్థపై కేసు నమోదు

కాచిగూడ,సెప్టెంబర్ 23: అమాయకులను నమ్మించి డబ్బులు దండుకున్న ఓ ట్రావెల్ ఏజెన్సీపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం కడపకు చెందిన గంటసాల సుభాశ్‌చంద్ర(44) కుద్బిగూడలో లోటాస్ హాలిడే టూర్స్, ట్రావెల్స్ ఏజెన్సీని నడుపుతున్నాడు. కొంత కాలంగా అమాయకులను మభ్యపెట్టి విదేశీ వీసా లు, విహార యాత్రలకు వెళ్లేందుకు టికెట్లను ఇప్పిస్తానని వారి నుంచి రూ.30 లక్షలు దండుకున్నా డు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బదిరులకు సంకేత భాష ఎంతో అవసరం

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 23: సంకేత (సైన్) భాషల సృష్టి పరిరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం ఎంతో ముఖ్యమని సైంటిస్టు డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జీపీ. శ్రీనివాస్ మూర్తి , స్పెషల్ ఫార్మర్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ క్రిమినల్ కోర్టు జస్టిస్ భాష నవాజ్‌ఖాన్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ, శర్మ అన్నారు. సోమవారం నేరేడ్‌మెట్ శ్రీకాలనీలోని హెల్లెన్ కెల్లర్ విద్యాసంస్థల ఆవరణలో ఇంటర్నేషనల్ సైన్ (సంకేత) భాష దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిరుల జీవితాలకు సంకేత భాష ఎంత అవసరమో అవగాహన పెంచుకోవడానికి ఈ రోజు తోడ్పడుతుందని అన్నారు. హెల్లెన్ కెల్లర్ బదిరుల పాఠశాల ఫౌండర్ చైర్మన్ లయన్ పఠాన్ ఉమ్మర్‌ఖాన్ వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బదిర విద్యార్థీ విద్యార్థులు, బదిర పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రతినిధులు జస్టిస్ భాష నవాజ్ ఖాన్, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ,శర్మ

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 23 : రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం వినాయకనగర్ డివిజన్ ఎస్ఎస్ గార్డెన్‌లో మల్కాజిగిరి జిల్లా బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మితో కలిసి ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, కన్వీనర్ డివిన్ వెంకటేష్, నాయకులు సంతోష్ గౌడ్, శ్రీకేష్, దినేష్, పవన్, రుత్విక్, సంతోష్ యాదవ్, సీనియర్ నాయకులు వీకే మహేస్, వాసంశెట్టి శ్రీనివాస్, మాణిక్‌రెడ్డి, ఓం ప్రకాష్, బాల్బందర్‌గౌడ్, జ్యోతిర్మయి, జగదీష్‌గౌడ్, సాయి సురేష్, గోపాల్, జగదీష్‌చారి పాల్గొన్నారు.

27న యువజనోత్సవ పోటీలు

మేడ్చల్, సెప్టెంబరు 23 : యువతలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈనెల 27 జిల్లా స్థాయిలో యువజనోత్సవ పోటీలు నిర్వహిస్తుంది. 15 నుంచి 29 ఏండ్లలోపు ఉన్న వారు ఈ పోటీల్లో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 26వ తేదీలోగా కలెక్టరేట్ రెండో అంతస్తులో ఉన్న ఎస్-8 జిల్లా యువజన, క్రీడల కార్యాలయంలో వ్యక్తిగతంగా లేదా dysomedchal@gmail.com మెయిల్ ద్వారా లేదా వాట్సాప్ నంబరు 7660919518 నెంబర్‌లో పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. జానపద నృత్య పోటీలకు సభ్యుల సంఖ్య 10కి మించరాదని, ప్రదర్శనకు గరిష్ట కాల పరిమితి 15 నిమిషాలు ఉంటుందన్నారు. జానపద పాటల బృందం సభ్యుల సంఖ్య కూడా 10కి మ